


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 2 జనవరి 2025 5 పేజీలు




# నయా జోష్‌తో... 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం..







- అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు..
- ఆట పాటలతో హోరెత్తించిన యువత..
- ఆలయాలకు పెరిగిన భక్తుల తాకిడి...
- వేడుకలు శృతిమించకుండా కట్టడి చేసిన పోలీసులు..

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను నూతన ఉత్సాహంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఫుల్ జోష్ గా జరుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కేరింతల మధ్య పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025 కు ఘనంగా స్వాగతం పలికారు. గడిచిన సంవత్సరం మిగిల్చిన జ్ఞాపకాలు, అనుభవాలను గుర్తు చేసుకుంటూ.. 2025 ప్రశాంతంగా సాగాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికారు.

2లో

## బీసీ మహాసభ పోస్టర్ విడుదల చేసిన
# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

- ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభ
- మద్ధతు ప్రకటించిన సర్పంచ్ ల సంఘం జేఏసీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ

2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



# న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



సూర్య కామారెడ్డి

2లో

## కామారెడ్డి డీఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన
# ఎఎస్పీ చైతన్య రెడ్డి

సూర్య క్రైమ్ కామారెడ్డి

జిల్లాలో సబ్ డివిజన్ ఎస్పీగా చైతన్య రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్లోని సిఐలు ఎస్ఐలతో ఆమె సమావేశ మయ్యారు పెండింగ్ కేసులను వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అడిగి తెలుసుకున్నారు. పోలీసు అధికారులు పనితీరు కొత్త యాడాదిలో చేయాల్సిన పనుల గురించి చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు ఇబ్బందులు కలవకుండా పరిష్కరించాలని చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఐలు. ఎస్సైలు. కానిస్టేబుల్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నయా జోష్ తో.. నూతన సంవత్సరానికి ఆహ్వానం..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం సాయంత్రం నుండి చికెన్ సెంటర్లు, బేకరీలు, మద్యం దుకాణాలు, కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి వరకు సరదాగా గడిపి గడిపి రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి న్యూ ఇయర్ కి వెల్కమ్ చెబుతూ సందడి చేశారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. కేకులు తినిపించుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.



**కొత్త సంవత్సరం.. కొత్త కోరికలు..**

కొత్త సంవత్సరం వేళా ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సెలవు దినం ప్రకటించడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు పోటెత్తారు. జిల్లాలోని పలు ఆలయాలకు ఉదయం నుండే భక్తులు చేరుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో తమ కోరికలు తీరాలని భగవంతుని ప్రార్థించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

**పోలీసుల స్పెషల్ డ్రైవ్..**

డిసెంబర్ 31 వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వేడుకలు శృతిమించకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారి కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ప్రధాన కూడలిలతోపాటు వీధులలో గస్తీ నిర్వహించారు. డిజె సౌండ్ పెట్టిన, భారీ శబ్దాలతో టపాసులు కాల్చిన కఠిన చర్యలు తీసుకుంటామని ముందే హెచ్చరించారు. పోలీసుల ముందస్తు హెచ్చరికలతో యువత జాగ్రత్తలు వహించగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి .ప్రజలంతా తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.

**పెద్ద మొత్తంలో అమ్ముడుపోయిన మద్యం, మాంసం**

ఏడాది చివరి రోజు అయిన డిసెంబర్ 31 న ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీగా మద్యం, మాంసం అమ్మకాలు జరిగినట్లు తెలుస్తుంది. గతంతో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగినట్లు వైన్స్ షాప్ యాజమాన్యాలు సైతం చెబుతున్నాయి. రోజువారి సాధారణ అమ్మకాలు కంటే డబల్ స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. దీంతో నూతన సంవత్సర వేడుకలు తెలంగాణ ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయాన్ని తెచ్చి పెట్టినట్లు తెలుస్తుంది. అలాగే మాంసం విక్రయాలు కూడా జోరుగా సాగినట్లు వ్యాపారులు తెలిపారు. అర్ధరాత్రి వరకు మాంసం కోసం గిరాయికి కొనసాగింది. పలు రెస్టారెంట్లలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పలు ఆఫర్లు ఇవ్వడంతో వ్యాపారాలు జోరుగా కొనసాగాయని సంతోషం వ్యక్తం చేశారు.

# బీసీ మహాసభ పోస్టర్ విడుదల చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం నాడు విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవుతాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్దతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు. కవిత గారి నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వా చారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కామారెడ్డి ఆర్ డి ఓ ఆఫీస్ ముందు.....

## - సివిల్ సప్లై హమాలీలు AITUC ఆధ్వర్యంలో సమ్మె

**సూర్య కామారెడ్డి**

ఏ టి యు సి అనుబంధ సంఘం.... సివిల్ సప్లై హమాలీల నిర్వాదిక సమ్మె బుధవారం రోజునకామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది హాజరై ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము పెంచిన అమలు రేట్లు సంవత్సరం పాటు కాలయాపన నిర్వహించారని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచి ఎగుమతి దిగుమతి రేట్లు 29 రూపాయలు క్వింటాల్కు అదే విధంగా పెంచిన అమలీల రేట్లను వెంటనే అమలు చేయాలని అమలు చేయాలని జీవోలు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో 7 గోదాములు కిరాయిలో కొనసాగుతున్నాయని అనేక సమస్యలతో కార్మికులు జిల్లా వ్యాప్తంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము సొంత గోదాములు నిర్మించాలని ఆయన అన్నారు.అట్లాగే ఈఎస్ఐ సౌకర్యం 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని ప్రమాదం చెందిన కార్మికునికి పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు రాష్ట్ర ప్రభుత్వము పెంచకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు అట్లాగే నిరుపేదలకు బియ్యము అందించే కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వము పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పటికైనా వీరి డిమాండ్లను ఆయన అన్నారు. ఈ నిరువాధిక సమ్మెలో కామారెడ్డి ఎమ్మెల్యేస్ పాయింట్ కార్మికులు. కే బీరయ్య వై గంగరాజు కె బాజీ భీమయ్య ఎల్లేశం శ్రీనివాస్ సంపత్ ప్రసాద్ ప్రవీణ్ మహేష్ బాలమల్లు కిష్టయ్య సంపత్ సాయిలు శ్రీకాంత్ పద్మ ఒకటో రోజు సమ్మెకు ఏఐటీయూసీ సీరియల్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాదిసి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. దశరథ్ కామారెడ్డి మున్సిపల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ సుదర్శన్ రాజు. డి ఈ ఓ శ్రీకాంత్ ఈ సమ్మెకు సంఘీభావం తెలపడం జరిగింది.




# న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా డ్రంక్ అండ్ కేసులు నమోదు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా పోలీసులు డిసెంబర్ 31 సందర్భంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా కామారెడ్డి వ్యాప్తంగా 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. అంతేగాకుండా 66 వెహికల్స్ సీజ్ చేయడం జరిగిందని ఆమె అన్నారు. కామా రెడ్డి సబ్ డివిజన్లో 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు ఎల్లారెడ్డి సబ్ డివిజన్లో28 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బిబాన్సువాడ సబ్ డివిజన్లో 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు. జన్మదినట్టలు తెలిపారు.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 66 వెహికిల్స్ సీజ్ చేయడం జరిగిందన్నారు.ఇకపై కూడా ఎవరు మద్యం త్రాగి వాహనాలు నడపరాదని రహదారి భద్రతా నియమ నిబంధనలను పాటించి ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలు తగ్గే విధంగా పోలీసు శాఖ వారు తీసుకునే చర్యలలో ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామని జిల్లా ఎస్ పి సింధు శర్మ అన్నారు.




# ప్రభుత్వ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ ఆర్థిక సహాయం

**సూర్యకామారెడ్డి**

కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి కాంప్లెక్స్ పరిధిలోగల కాకతీయ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు కామారెడ్డి బ్రాంచ్ వారు స్కూలు కు డెస్క్ బెంచి ల ఫర్నిచర్ కొనుగోలుకై , ఎనభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో నేడు అందజేశారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ శరత్ కుమార్ కామత్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనలో తమ బ్యాంకు ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ శ్రీ వి వసుదేవన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. హైదరాబాద్ రీజినల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వెంకటేష్ దీవనపల్లి మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల అభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ప్రధానమైనదని పేర్కొన్నారు. కౌన్సిలర్ కృష్ణాజి రావు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిందిగా బ్యాంకు వారికి విజ్ఞప్తి చేశారు. దేవునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గంగా కిషన్ మాట్లాడుతూ, తమ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ స్కూలు కు ఫర్నిచర్ అందించి చేయూతను ఇచ్చినందుకు ఐడిబిఐ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ మాట్లాడుతూ , పాఠశాల అభివృద్ధికి ఐడీబిఐ బ్యాంక్ తోడ్పాటును అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయురాలు , నిషాత్ , స్రవంతి,మాధవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి సంధ్య భాయ్, సమాజ సేవకులు రాజేశ్వర్ , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విస్తృత తనిఖీలు చేసిన రవాణాశాఖ అధికారులు

**సూర్య కామారెడ్డి**

జాతీయ రోడ్డు భద్రత మా సో త్సవాల్లో సందర్భంగా బుధవారం రోజున స్థానిక బిక్కనూరు టోల్గేట్ వద్ద వాహనాలను భారీగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఇతర అధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు. సీట్ బెల్ట్,హెల్మెట్,,వాహనాలకు సంబంధించిన తదితర పత్రాలు,కలిగి ఉండాలని ప్రయాణించడం ముఖ్యమని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఇతనిఖిలలో ఏ ఎం వి ఐ లు ఇతర రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మూర్‌లో ఘనంగా భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలు

**సూర్య ఆర్మూర్ టౌన్**

మాలల హక్కుల కోసం నిరంతరం భీమా కోరేగావ్ మహర్ యుద్ధ వీరుల స్ఫూర్తితో పోరాడుదామని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కో-చైర్మన్ అంగరి ప్రదీప్ పిలుపునిచ్చారు. బుధవారం ఆర్మూర్ మండల కేంద్రంలో భీమా కోరేగావ్ 207వ శౌర్య దివస్‌ని పురస్కరించుకుని మాల సంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘం,దళిత ఐక్య సంఘటన, యశోబుద్ధ ఫౌండేషన్, వివిధ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భీమాకోరేగావ్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్‌లో వివిధ దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం భీమా కోరేగావ్‌లో 1818 జనవరి



1న జరిగిన యుద్దంలో వీరమరణం పొంది అమరులైన మహర్ సైనికుల అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.యశో బుద్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుద్ధ వందన చేసి నూతన సంవత్సర కలమణిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఆర్గుల్ సురేష్,డి లింగన్నమాల,కొంతం మురళీ,మార్ల ప్రభాకర్, పింజ భూమేశ్వర్‌లు మాట్లాడుతూ బ్రాహ్మణ పీష్వాలపై మహర్ రెజిమెంట్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ శౌర్య దివాస్ అని 500మంది మహర్ వీరులు, 28వేల మంది పీష్వా బ్రాహ్మణ సైన్యం తో మహారాష్ట్ర కోరేగావ్‌లో భీమా నది వద్ద భీకర యుద్ధం చేసి విజయం సాధించారని వివరించారు. మహర్ వీరుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు అనంతరం సామాజిక సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ సాధించిన రిటైర్డ్ టీచర్ మాదరి రాజన్న ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మట్టా అమృత్ రావు, అబ్దుల్ హుస్సేన్, జిన్నా జనార్దన్, వికాస్ పవర్, కొంతం పూర్ణ, అంబులెన్స్ రాజు, టీం నాయకులు, బుద్దిస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**సూర్య - నవీపేట్**



మండల కేంద్రం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ను ఆపి తనిఖీ చేయగా సరైన ధ్రువపత్రాలు లేక పోవడంతో స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఈ యొక్క టిప్పర్ రెంజల్ మండలం బోర్గాం గ్రామానికి చెందిన వ్యక్తిదిగా గుర్తించామని.ఇట్టి టిప్పర్ ను తగిన చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పజెప్పడం జరుగుతుందని అనుమతులు లేకుండా మొరం, ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో మున్నూరు కాపులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, ప్రస్తుతం మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని మండలంలోని కాచాపూర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు అన్నారు. బుధవారం గ్రామంలోని విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా మున్నూరు కాపు సంఘ సభ్యుడు ఆకుతోట స్వామిని మున్నూరు కాపు సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్‌గా స్వామిని నియమించిన ప్రభుత్వ సలహాదారు షబీర్ అలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ముదం చిన్న బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన కౌన్సిలర్లు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు తమ బిల్లులను చెల్లించడం లేదని మున్సిపల్ కమిషనర్ స్పందనకు వినతిపత్రం అందజే శారు. సందర్భంగా కౌన్సిలర్ రాజేశ్వరి మాట్లాడుతూ తమ పనులు ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు చెల్లించడం లేదని వాపోతున్నారు. పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బిల్లులు చెల్లించడం లేదని చెల్లించమని అడిగితే బడ్జెట్ లేదని తెలియజేస్తున్నారని వచ్చిన బడ్జెట్‌ను తమ అనుచరులకు ఈమధ్య చేసిన పనులకి బిల్లులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రభుత్వ సలహా గారు షబ్బీర్ అలీ దృష్టికి జిల్లా కలెక్టర్ ఆశీష్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, అంజాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



- 12వ వార్డు సమస్యలపై వినతి పత్రాన్ని అందించిన ఎల్లారెడ్డి మున్సిపల్ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎమ్మెల్యే మదన్మోహన్‌కు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఆధ్వర్యంలో బుధవారం కౌన్సిలర్లు బుధవారం హైదరాబాద్లోని ఎమ్మెల్యే మదన్ స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు స్వీట్లు తినిపించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు 12 వార్డులు నెలకొన్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించి 12వ అవార్డులో గతంలో వేసిన సిసి రోడ్డు, డ్రైనేజీలు అంత డ్యామేజ్ అయిపోవడం జరిగిందని వాటి స్థానంలో కొత్తగా సిసి రోడ్లు డ్రైనేజీల కోసం నిధులను మంజూరు చేయాలని 12వ వార్డు కౌన్సిలర్ జంగం నీల కంఠం కోరారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ త్వరలో అన్ని వార్డుల్లో పాత సిసి రోడ్ల స్థానంలో కొత్తగా సిసి రోడ్లు వేయడానికి నిధులను సమకూరుస్తానని, డ్రైనేజీలను అండర్ డ్రైనేజీలుగా మార్చేవెయ్యడానికి నిధులను అందిస్తానని వారితో అన్నారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లారెడ్డి పెద్ద చెరువు, మినీ ట్యాంక్ బండ్, బస్టాండ్, ప్రభుత్వ ఆస్పత్రి పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నునుగొండ శ్రీనివాస్, మంచిర్యాల విద్యాసాగర్, గాదె తిరుపతి, సంఘని పోచయ్య, అల్లం శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ, ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన నాయకులు

**సూర్య-బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్‌లను బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని ఎన్నికలలో మంచి విజయాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గాల్ రెడ్డి, అంకం రాజు ఉన్నారు.

## ఏఎస్పిని కలిసిన సీఐ సంపత్ కుమార్

**సూర్య- బిక్కనూర్**




అడిషనల్ ఎస్పీగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డిని సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పి చైతన్య రెడ్డి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, కేసులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని ఆమె సూచించారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారు లోని స్థానిక సిద్దిరామేశ్వర ఆలయ సమీపంలో ఉన్న అయ్యప్ప ఆలయంలో బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

## "శుభం కరోతి కళ్యాణం" క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య ఇందూరు**




ఎన్టీఆర్ చౌరస్తాలో గల "శుభం కరోతి కల్యాణం" గణపతి టెంపుల్ యొక్క క్యాలెండర్‌ని టెంపుల్‌లో బుధవారం డాక్టర్ అంకిత్, రణ్వీర్, సుబేదార్, శ్యాంసుందర్‌లు ఆవిష్కరించారు. హ్యాపీ డెంటల్ హాస్పిటల్ తరపున డాక్టర్ అంకిత్ గత తొమ్మిది సంవత్సరాలుగా క్యాలెండర్లను భక్తులకు అందజేస్తున్నారు. ఈరోజు దాదాపు 2500 క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట సతీష్, భూపాల్ పాల్గొన్నారు.

## నేడు ఏకసభ్య కమిషన్ రాక

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ ఈ నెల 2న (గురువారం) ఉదయం 11.00 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), నిజామాబాద్ నందు ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం విచ్చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వారు హాజరై, తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ కు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ఎస్సీ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, ఇతర ఉద్యోగులు, ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు హాజరై ఏకసభ్య కమిషన్ కు తమ తమ వినతులు అందజేయాలని అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీలకు ఇచ్చిన హామీని అమలుచేయాలి

## -సిఐటియు డిమాండ్

**సూర్య కామారెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వ సీల్ సప్లై అమాలీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని సిఐటి ఆధ్వర్యంలో ధర్నా చేశారు.బుధవారం ఎం ఎల్ ఎస్ పాయింట్ బిచ్కుంద సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ వీరికిమద్దతుతెలిపిఅయన మాట్లాడుతూ. సివిల్ సప్లై కమిషనర్ తొ చర్చలు.4 అక్టోబర్ 2004 జరిగిన చర్చలో భాగంగా క్వింటాలకు 26 రూపాయలు ఉన్నటువంటి హమాలీ రేటు 29 రూపాయలకు పెంచుతూ అంగీకరించడం జరిగింది. అలాగే రెండు జతల బట్టలు, కుట్టు కూలీతో సహా ఇస్తామన్నారు.ప్రతి సంవత్సరం



దసరా బోనస్ తో పాటు స్వీటు రేట్లు పెంచుతామని పెండింగ్లో ఉన్న 10 నెలల కమిషన్ రేట్ ఇస్తామని.ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు. ఆరోగ్య హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పి. రాష్ట్ర సివిల్ సప్లైకమిషనర్, పౌర సరఫరల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హమాలి సోదరులతో జరిగిన చర్చలు అంగీకరించ డంజరిగింది.ఒప్పంద ప్రకారం జీవో ఇవ్వకపోవడం శోచనీయమని సురేష్ అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సివిల్ సప్లై హమాలీలతో జరిగిన ఒప్పంద ప్రకారం జీవో విడుదల చేయాలని సురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు పండరి,కార్యదర్శి అశోక్ లతోపాటు బిచ్కుంద ఎం.ఎల్.ఎస్. పాయింట్ హమాలీ సోదరులు సంతోష్, రవీందర్, అంజయ్య, శివాజీ, నాందేవ్, సాయిలు, శ్రీనివాస్తదితర హమాలీలు పాల్గొన్నారు.

# త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి

**సూర్య నాగిరెడ్డి పేట్**

నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని తాండూర్ గ్రామంలో త్రిలింగేశ్వర ఆలయంలో మాజీ జెడ్పిటిసి, రాష్ట్ర జెడ్పిటిసిల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి ఉమన్నగారి మనోహర్ రెడ్డి త్రిలింగేశ్వర ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి తన సొంత డబ్బులతో త్రిలింగేశ్వర ఆలయానికి సంబంధించిన 2025 సంవత్సరం క్యాలెండర్లను తయారు చేయించి గ్రామస్తులతో మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తనవంతు భాగంగా త్రిలింగేశ్వర ఆలయం చరిత్రను క్యాలెండర్ రూపంలో ముద్రించి నాలుగు మూలలకు తెలిసే విధంగా



క్యాలెండర్ ను తయారు చేయించానన్నారు. సుమారు 5000 క్యాలెండర్లను త్రిలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. త్రిలింగేశ్వర ఆలయ చరిత్రను లిఖితపూర్వకంగా ముద్రించి నాలుగు మూలలకు తెలియజేయడమే తన లక్ష్యమన్నారు.ఇలాగైనా త్రిలింగేశ్వర ఆలయం చరిత్ర నాలుగు మూల లకు వ్యాపించి భక్తులు,ప్రజలు ఎక్కువ సంఖ్యలో సందర్శిస్తారని తన ఉద్దేశమన్నారు. త్రిలింగేశ్వర ఆలయ చరిత్ర క్యాలెండర్ రూపంలో తయారు చేయించడం శివుడిచ్చిన ఆజ్ఞ అని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దత్తు నాయకులు ధనుంజయ్, దివిటి కిష్టయ్య, శ్యామ్ రావు, నరసింహారెడ్డి, బన్సీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**సూర్య - నవీపేట్**

మండల కేంద్రం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ను ఆపి తనిఖీ చేయగా సరైన ధ్రువపత్రాలు లేక పోవడంతో స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఈ యొక్క టిప్పర్ రెంజల్ మండలం బోర్గాం గ్రామానికి చెందిన వ్యక్తిదిగా గుర్తించామని.ఇట్టి టిప్పర్ ను తగిన చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పజెప్పడం జరుగుతుందని అనుమతులు లేకుండా మొరం, ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో మున్నూరు కాపులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, ప్రస్తుతం మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని మండలంలోని కాచపూర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు అన్నారు. బుధవారం గ్రామం లోని విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా మున్నూరు కాపు సంఘ సభ్యుడు ఆకుతోట స్వామిని మున్నూరు కాపు సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్‌గా స్వామిని నియమించిన ప్రభుత్వ సలహాదారు షబీర్ అలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ముదం చిన్న బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ, ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన నాయకులు

**సూర్య-బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్‌లను బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని ఎన్నికలలో మంచి విజయాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గాల్ రెడ్డి, అంకం రాజు ఉన్నారు.

# నేడు ఏకసభ్య కమిషన్ రాక

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ ఈ నెల 2న (గురువారం) ఉదయం 11.00 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), నిజామాబాద్ నందు ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం విచ్చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వారు హాజరై, తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ కు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ఎస్సీ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, ఇతర ఉద్యోగులు, ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు హాజరై ఏకసభ్య కమిషన్ కు తమ తమ వినతులు అందజేయాలని అన్నారు.



# ఘనంగా బీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలు

**సూర్య ఆర్మూర్**

భీమా కోరేగావ్ శౌర్య దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. మాలల హక్కుల కోసం నిరంతరం భీమా కోరేగావ్ మహర్ యుద్ధ వీరుల స్ఫూర్తితో పోరాడుదామని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ అందరి ప్రదీప్ పిలుపునిచ్చారు. ఆర్మూర్ లో బుధవారం బీమా కోరేగావ్ 27వ శౌర్య దివాస్ ని పురస్కరించుకొని మాల సంఘాల జేఏసీ అంబేద్కర్ యువజన సంఘం దళిత ఐక్య సంఘటన యశో బుద్ధ ఫౌండేషన్ వివిధ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బీమా కోరేగావ్ విజయ్ దివాస్ ను ఘనంగా నిర్వహించారు. బీమా కోరేగావ్ లో 18 18 జనవరి 1న జరిగిన యుద్ధంలో వీర మరణం పొంది అమరులైన మహా సైనికుల వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. 28 వేల మంది పి శివ బ్రాహ్మణ సైన్యంతో మహారాష్ట్ర కోరేగావ్ లో భీమా నది వద్ద భీకర యుద్ధం చేసి విజయం సాధించారని వివరించారు. మహార్ వీరుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అర్గుల్ సురేష్, లింగన్న మాల, కొంతం మురళి, మూగ ప్రభాకర్, పింజా భూమేశ్వర్, మాధురి రాజన్న, అమృత్ రావు, జనార్ధన్, వికాస్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## - కేసు నమోదు చేసిన పోలీసులు.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని మత్తమాల గ్రామానికి చెందిన రావెల్లి మైసా గౌడ్ అతని భార్య పద్మ గత నెల 31న మత్తమాల గ్రామం నుండి ఎల్లారెడ్డికి బైక్ పై వస్తుండగా మార్గమధ్యలో మత్తమాల గ్రామ సమీపంలో గల సబ్ స్టేషన్ వద్ద రోడ్డుపైకి ఒక్కసారిగా అడవి పందులు వచ్చి మైసగౌడ్ భార్య పద్మ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఒక్కసారిగా ఇద్దరు కిందపడి గాయాల పాలైనారని,మైస గౌడ్ తలకు బలమైన గాయం తగలడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మాం మధ్యలో చనిపోయినాడని మృతుని అన్న కొడుకు రావెల్లి సాయ గౌడ్ బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ ఆర్థిక సహాయం

**సూర్యకామారెడ్డి**

కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి కాంప్లెక్స్ పరిధిలోగల కాకతీయ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు కామారెడ్డి బ్రాంచ్ వారు స్కూలు కు డెస్క్ బెంచి ల ఫర్నిచర్ కొనుగోలుకై , ఎనభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో నేడు అందజేశారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ శరత్ కుమార్ కామత్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనలో తమ బ్యాంకు ఎప్పుడూ ముందుంటు ందని పేర్కొన్నారు. హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ శ్రీ వి వసుదేవన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని వసతులు కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. హైదరాబాద్ రీజినల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వెంకటేష్ దీవనపల్లి మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల అభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ప్రధానమైనదని పేర్కొన్నారు. కౌన్సిలర్ కృష్ణాజి రావు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిందిగా బ్యాంకు వారికి విజ్ఞప్తి చేశారు. దేవునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గంగా కిషన్ మాట్లాడుతూ, తమ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ స్కూలు కు ఫర్నిచర్ అందించి చేయూతను ఇచ్చినం దుకు ఐడిబిఐ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ మాట్లాడుతూ , పాఠశాల అభివృద్ధికి ఐడీబిఐ బ్యాంక్ తోడ్పాటును అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయురాలు , నిషాత్ , స్రవంతి,మాధవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి సంధ్య భాయ్, సమాజ సేవకులు రాజేశ్వర్ , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.